

ఖానాపూర్ : తర్లపాడులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



పెంబి : యాపల్‌గూడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలి

- బీఆర్ఎస్ నేతల ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి

ఖానాపూర్, అక్టోబర్ 31 : తర్లపాడు, గోసంపల్లె గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పథకాలు, అభివృద్ధి పనులపై వివరించారు. ఇతర పార్టీల నాయకులు చెప్పే మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కారుగుర్తుకు వేసి జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు రామిడి మహేశ్, పెద్ది మల్లేశ్, పెద్ది నర్సయ్య, రత్నం, సంతోష్, నగేశ్, శ్రీనివాస్, గంగాధర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

పెంబి, అక్టోబర్ 31 : బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ సర్కారు ధ్యేయమని బీఆర్ఎస్ సోషల్‌మీడియా మండల కన్వీనర్ బడుగు మల్లేశ్ పేర్కొన్నారు. మంగళవారం యాపల్‌గూడ, రాంనగర్ గ్రామాల్లో ఇంటింటికీ విస్తృతంగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, మ్యానిఫెస్టో గురించి వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు సుతారి మహేందర్, చెట్టి ధర్మేందర్, గోదూరి సరోజ, సాయివర్ధన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



కడెం : పెద్దబెల్లాల్‌లో బీఆర్ఎస్ బూత్ కమిటీని ఎన్నుకుంటున్న నాయకులు

## బీఆర్ఎస్‌లోకి పలువురి చేరిక

మందపల్లి గ్రామంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు చింతకింది రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు మహిళలు, యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చింతకింది రాజేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బూత్ కమిటీల ఎన్నిక

కడెం, అక్టోబర్ 31 : పెద్దబెల్లాల్, చిన్నబెల్లాల్, లక్ష్మిసాగర్ గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెలుగూరి రాజేశ్వర్‌గౌడ్, జడ్పీటీసీ పురపాటి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి, జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు రఫీక్ హైమద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ గెలుపునకు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం వంద మంది చొప్పున ఒక బూత్ కమిటీని ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ నాయకులు సురేందర్, సన్నీ, సంగెపు రాజు, బత్తుల బాలరాజు, బొర్లకుంట శ్రీనివాస్, తాటికొండ వెంకటేశ్, శశాంక్‌గౌడ్, ఎండపెల్లి వెంకటేశ్, తుప్ప ప్రశాంత్, కైరం దశరత్‌గౌడ్, రాజు, కమ్మరి జగన్, బత్తుల రవీందర్, సాయిచంద్, శాంతి, శాలేమ్, సుద్దాల జగన్, చెన్ను మల్లేశ్, భుక్యా బాపురావు, ముడికే మల్లేశ్‌యాదవ్, గంగసాగర్, ఆనంద్, రాజేందర్, మోహన్‌నాయక్, ప్రకాశ్, భీమన్న, అశోక్, డప్పు శంకర్, బింగి రాజన్న, ఎల్లయ్య, రాజారెడ్డి, కిషన్‌నాయక్, స్వామినాయక్, కొక్యనాయక్, శ్రీనివాస్, తదితరులున్నారు.

# ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వర్తించాలి



పోలింగ్ అధికారులకు శిక్షణ ఇస్తున్న ట్రైనర్

ఖానాపూర్ టౌన్, అక్టోబర్ 31: ఎన్నికల నిబంధనలు పాటిస్తూ పోలింగ్ కేంద్రాల్లో విధులను పకడ్బందీగా నిర్వర్తించాలని ఉట్నూర్ ఆర్డీవో జీవారెడ్డి సూచించారు. మంగళవారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ అధికారులకు ఒక రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. శిక్షణ తరగతులను స్థానిక తహసీల్దార్ పరిమల్ భౌమిక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ నియోజకవర్గంలోని ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల్లో ఎన్నికల విధులు పర్యవేక్షణకు 311 మందికి శిక్షకులతో శిక్షణ అందించినట్లు చెప్పారు. పోలింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ, ప్రవర్తన నియమావళి, పోలింగ్ ప్రక్రియ, వీవీ ప్యాడ్, ఈవీఎంల పనితీరుపై పూర్తి స్థాయి అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి విషయం తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని పోలింగ్ అధికారులకు సూచించారు. నాలుగు మండలాల రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం



సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

దస్తురాబాద్, అక్టోబర్ 31 : మండలంలోని గొడిసశ్రీర్యాల ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 20వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

కుభీర్, అక్టోబర్ 31 : పల్సి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ మండల సాధన సమితి అధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 20వ రోజుకు చేరుకున్నాయి. ఈ రోజు దీక్షల్లో గ్రామానికి చెందిన పలువురు యువకులు పాలు పంచుకున్నారు.

# యాదవ సంఘం కార్యవర్గం ఎన్నిక



కొత్త కార్యవర్గాన్ని సన్మానిస్తున్న యాదవులు

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 31 : ఖానాపూర్ మండల యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సత్తనపెల్లి గ్రామంలో జరిగిన యాదవ సంఘం మండల స్థాయి సమావేశంలో 24 గ్రామాలకు గానూ కొత్తగా కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రాపెల్లి రవి, గోపు రత్నం, జక్కుల నవీన్, అధ్యక్షుడిగా అల్లి రాజమల్లు, కార్యదర్శి రాపెల్లి రాజు, ఉపాధ్యక్షులుగా మల్లేశ్, శ్రీనివాస్, మాన్క రమేశ్, కోశాధికారిగా గంగన్న, ప్రచార కార్యదర్శిగా కృష్ణమూర్తి, సత్యనారాయణ, సలహాదారులుగా రాజేశ్వర్, వెంకటి, రమేశ్, పోశన్న, శ్రీనివాస్ ముఖ్య సలహాదారులుగా రాజన్న, చంద్రయ్య, శ్రీను, చంద్రశేఖర్, అనిత్‌ను ఎన్నుకున్నారు. మండలంలోని యాదవ సంఘాల సమస్యలకు తన వంతు కృషి చేస్తానని అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల యాదవులు పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహనాల తనిఖీ

దస్తురాబాద్, అక్టోబర్ 31 : రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి పోలీసులు విస్తృతంగా తనిఖీ చేపట్టారు. మంగళవారం మున్యాల, భూత్కూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార వాహనాల ధ్రువీకరణ పత్రాలు, ద్విచక్ర వాహనాలు, కారు డిక్కీలు, బ్యాగ్‌లను క్షుణంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నిబంధనలను పాటించి, పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కోడ్ నిబంధనలను పాటించని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది రవి, తదితరులు పాల్గొన్నారు.



బ్యాగ్‌ను తనిఖీ చేస్తున్న ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి

## వేంకటేశ్వరాలయంలో పూజలు

ఖానాపూర్, అక్టోబర్ 31: ఖానాపూర్ మండలం సుర్జాపూర్‌లోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో రథోత్సవం, జాతర ముగిసినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొ న్నారు. కాగా మంగళవారం నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఏరియా దవఖాన ఆర్ఎంవో డాక్టర్ వేణుగోపాల కృష్ణ, వైద్యుడు రమేశ్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. స్థానాచార్యులు అనీష్ ఆచార్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయన ను సన్మానించారు. ఆలయ కమిటీ అద్యక్షుడు నరేందర్, మాజీ జడ్పీటీసీ రాథోడ్ రాముసాయక్ తదితరులు ఉన్నారు.



పూజలు చేస్తున్న ఆర్ఎంవో వేణుగోపాలకృష్ణ